GLOBAL TELUGU CHRISTIAN MINISTRIES

GTCM

# NEWS LETTER

For Private Circulation only January - February 2016

డియర్ జీటీసీయెమ్మర్స్,

ప్రభువైన యేసు క్రీస్తునామంలో మీకు శుభాలూ, నూతన సంవత్సర దీవెనలూ తెలియజేస్తూన్నా! క్రిస్మస్, నూతన సంవత్సర సంబరాలు మనమంతా ఘనంగానే జరుపుకొన్నామని భావిస్తోన్నా. క్రిస్మస్ మరునాడే బాక్సింగ్ డే వస్తుంది. జ్ఞానులు తమ పెట్టెలు విప్పి ప్రభువుకు బహుమతులు సమర్పించినట్లు ఆ దినం మనం కూడా మన పెట్టెలు విప్పి మనకులానే దేవుని స్వరూపంలో నిర్మించబడి సంతోషాన్ని కోల్పోయిన వారికి సహాయం చేయడం క్రిస్మస్ సంబరాలకు పరలోకంలో రికాగ్నిషన్ కలుగజేస్తుంది. అలా స్పందించకపోవడం క్రిస్మస్ బాలుని ఏమాత్రం సంతోషింపచేయదని క్రైస్తవ్యం గుర్తించాలి. గత మాసంలో చెన్నై ప్రాంత తెలుగు సంఘాల కాపరులకు కొంత సహాయం అందించడానికి ప్రభువు కృపనిచ్చారు. ఆయనకే స్తోత్రాలు. సహకరించిన వారికి వందనాలు. నూతన సంవత్సరంలో పరలోకంలో ఆనందాన్ని కల్పించే క్రియా సంకల్పానికి నిర్ణయిద్దాం.

– రూఫస్

## 2015వ సంవత్సరంలో నా క్రైస్తవ విశ్వాస జీవితం - వ్యక్తిగత పరిశీలన

–పాస్టర్ ప్రియనాథ్ రూఫస్

### వ్యక్తిగత జీవితం:

1. గత సంవత్సర కాలంలో నీ వ్యక్తిగత జీవితం ఎలా వుంది?

అ. నిన్ను గూర్చి నీవు తృప్తికరంగా ఉన్నావా?

ఆ. నీ జీవితంలో అన్ని కోణాల్లోనూ సమతుల్యంగా నీవు ఎదుగుతున్నావా – అనగా శారీరక, మానసిక, సామాజిక, ఆత్మీయ పరిస్థితులలో?

ఇ. పైన చెప్పబడిన పరిస్థితులలో నీలో ఏదైనా వెలితి గమనిస్తున్నావా?

ఈ. గత సంవత్సరమంతటిలోనూ దేవుని ఆశీర్వాదం అనుభవించినట్లు భావిస్తున్నావా – అనగా నీ ఉద్యోగ, వ్యాపార జీవితంలో, బిడ్డల విద్యా, ప్రవర్తనా, ఆత్మీయ ఎదుగుదలలో, సమాజంలో గౌరవంలో, కుటుంబ ఆరోగ్య పరిస్థితుల్లో?

### కుటుంబ జీవితం :

- ☞ గత సంవత్సరమంతటిలోనూ నీ కుటుంబ జీవితం నీకు సంతృప్తికరంగా ఉన్నదా?
- ☞ నీ భార్యతో / భర్తతో నీ జీవితం సంతృప్తి కరంగా ఉన్నదా?
- ☞ నీ బిడ్డలతో నీ జీవితం సంతృప్తికరంగా ఉన్నదా?
- ☞ నీ బిడ్డల జీవితాల్లో ఏమైనా ఆశీర్వాదాలు నీవు చూశావా?
- ☞ నీ కుటుంబ జీవితంలో అన్ని కోణాల్లోనూ సమతుల్యంగా నీవు ఎదుగుతున్నావా?
- ☞ నీ కుటుంబ సభ్యులు తరచుగా అనారోగ్యంచేత బాధింపబడుతున్నారా?
- ☞ మందులకూ, వైద్యులకూ ఎక్కువ ధనం ఖర్చు చేయాల్సి వస్తుందా?
- ☞ అనారోగ్యపరిస్థితులకు కారణాలు ఏమైవుంటాయని నీవు భావిస్తున్నావు?
- ☞ నీ కుటుంబ సభ్యులు నిన్ను ఎంత వరకు గౌరవిస్తున్నారు?
- ☞ గత సంవత్సరమంటిలోనూ నీ కుటుంబ జీవితంలో దేవుని కృప విస్తరించియున్నదని నీవు నమ్ముతున్నావా – అనగా నీ బిడ్డల విద్యా, ప్రవర్తనా, ఆత్మీయ ఎదుగుదలలో, కుటుంబ ఆరోగ్య పరిస్థితుల్లో?

### ఆర్థిక జీవితం:

- ☞ గత సంవత్సరమంతటిలో నీ ఆర్థిక పరిస్థితి ఎలా వుంది?
- ☞ నీ సంపాదన నీ అవసరాలకు సరిపోతుందా?
- ☞ ఋణ బాధలతో సతమతమౌతున్నావా?
- ☞ నీ ఆర్థిక పరిస్థితి మెరుగుపడడం కోసం ఏదైనా సైడ్ బిజినెస్ చేస్తున్నావా?
- ☞ ఆర్థికంగా నీ పరిస్థితి గతంలో కంటే మెరుగుగా వుందా?
- ☞ నీవు చేసే సైడ్ బిజినెస్ దేవుని చిత్తానికి అనువైనదిగా వుందా?

☞ ఋణ బాధలు వున్నట్లైతే దానికి కారణాలు ఏమై వుంటాయని భావిస్తున్నావు?
☞ నీ సంపాదనపై నీ భార్యకు, భర్తకు, బిడ్డలకు సమాన హక్కు వుందని, ఒకవేళ వారి సమ్మతితో నీవు ఖర్చులు చేయకపోతే దేవునికి సమాధానం చెప్పుకొనే రోజు వుందని తెలుసా?

**ఆత్మీయ జీవితం:**

☞ గత సంవత్సరమంతటిలోనూ నీ విశ్వాస / ఆత్మీయ జీవితం నీవు కోరుకొనే విధంగా కాక, దేవుడు కోరుకొనే విధంగా సంతృప్తికరంగా వుందా?
☞ నీవు, నీ కుటుంబం ఆత్మీయ జీవితంలో స్థిరంగా ఎదుగుతున్నారనే ధైర్యం నీకు వుందా?
☞ మీ ఆత్మీయ జీవితం ఆరోహణ క్రమంలో పెరుగుతుందని చెప్పడానికి నీ కారణాలేమిటి?
☞ నీ ప్రార్థనలకూ, నీ కుటుంబీకుల ప్రార్థనలకూ ఏయే విషయాల్లో జవాబులు పొందావు?

**సంఘ జీవితం :**

☞ గత సంవత్సరమంతటిలోనూ నీ సంఘ జీవితం నీకు సంతృప్తికరంగా వుందా?
నీ సంఘంలో–

1, నీ సంఘ కాపరి ఆత్మీయ జీవితం నీకు తృప్తికరంగా వుందా?
అ. లేకపోతే ఆయన దృష్టికి నీ అభిప్రాయాలు తీసుకువచ్చావా?
2. నీ సంఘంలో కార్యక్రమాలు నీ ఆత్మీయ జీవితానికి దీవెన కరంగా వున్నాయా?
అ. లేకపోతే ఏయే విషయాలు నీకు అసంతృప్తిగా వున్నాయో అవి దైవసేవకుని దృష్టికి తీసుకువచ్చావా?
3. నీ సంఘంలో చేసే ప్రార్థనలు నీకు, నీ కుటుంబానికి క్షేమకరంగా వున్నాయా?
4. నీవు, నీ కుటుంబం సంఘ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొంటున్నారా?
5. నీ సంఘం కేవలం నీ ఆత్మీయ జీవితం కొరకే కాక నీ వ్యక్తిగత జీవితం గూర్చి కూడా బాధ్యత కలిగి వున్నదా?
6. నీ సంఘ కార్యక్రమాల్లో ఏయే మార్పులు కావాలని నీవు కోరుకొంటున్నావు?
7. దేవుని సంఘము యొక్క ప్రాధమిక బాధ్యత "సువార్త ప్రకటన" అని, ఆ సువార్త ప్రకటన "సువార్త ప్రకటింపబడని ప్రాంతాల్లో" జరగాలనీ నీకు తెలసా?
8. నీ సంఘం ఆదిశగా ప్రయత్నిస్తుందా? – నీ సంఘం ఆ పని చేస్తున్నట్లైతే ఏ ప్రాంతాల్లో నీ సంఘ సువార్త పని జరుగుతూందో నీకు తెలుసా?
9. నీ సంఘం చేపట్టిన సువార్త పనిలో నీవు ఏవిధంగా పాలిభాగస్థుడవై యున్నావు?
10. ఎన్ని ఆదివార ఆరాధనలకు ఈ సంవత్సరం నీవు హాజరయ్యావు?
11. ఎన్ని వార మధ్య కార్యక్రమాల్లో నీవు హాజరయ్యావు?
12. నీకు ప్రభువిచ్చిన మందిరంలో సంతృప్తికరంగా నీవు ఆరాధించగలుగుతున్నావా?
13. నీకు ప్రభువిచ్చిన మందిరంలో ప్రత్యేక స్తుతి,కృతజ్ఞతా కార్యక్రమాల్లో నీవు దేవుని యెడల కృతజ్ఞత కలిగిన మనసుతో పాల్గొంటున్నావా?
14. సాతాను నిన్ను అనేక పనుల్లో తలమునకలుగా ఉంచి నీ దేవునితో నీ సహవాసానికి భంగం కల్పిస్తున్నాడేమో గమనించావా?
15. నీ సంఘం "యిచ్చుటను" గూర్చి సరియైన విధంగా బోధిస్తుందా?
అ. లేకపోతే "యిచ్చుటను" గూర్చిన సందేశాలు నీకు ఇబ్బందిగా ఉన్నాయా?
ఆ. అలా వుంటే దానికి కారణం నీవు ఎరుగుదువా?
16. దశమ భాగములతో నీవు దేవుని ఆరాధిస్తున్నావా? దశమ భాగము ఇవ్వకపోవుట దేవుని సొమ్ము దొంగిలించుట అని నీకు తెలుసా?
17. ఒక వేళ దశమ భాగములు, ఇతర కానుకలు ఇవ్వకపోతున్నట్లైతే నూతన సంవత్సరంలో ఏవిధంగా దేవుని యెడల నీ నమ్మకత్వాన్ని ప్రదర్శించాలనుకొంటున్నావు?
18. అనుదిన వాక్య పఠనము, ప్రార్థనలో నీవు ఎదుగుతున్నావా?
19. నీ అనుదిన వాక్యధ్యానం కొరకు బైబిల్‌తో పాటు మరియే గ్రంధాలు నీవు వాడుతున్నావు?
20. నీ గృహంలో కుటుంబ ఆరాధన వుందా?
21. లేకపోయినట్లైతే నూతన సంవత్సరంలో ప్రారంభించాలనుకొంటున్నావా?
22. గత సంవత్సరంలో ఒకవేళ నీలో తప్పులు వుంటే నూతన సంవత్సరంలో వాటిని దేవుని యెదుట, మనుష్యుల యెదుట సమాధానపరచుకోవాలని ఆశిస్తున్నావా?

*ప్రభువు నీకు తోడుగా ఉండి నీ ప్రయత్నాలను సఫలపరచును గాక!*

# చెన్నై తెలుగు క్రైస్తవ సంఘ కాపరులకు సహాయం

2015 డిసెంబర్ 21వ తేదీన చెన్నైలోని ఐనవరం రైల్వే కాలనీ ప్రేయర్ హాల్ నందు జిటిసియం ద్వారా వరద బాధితులకు సహాయం అందించే ఈ కార్యక్రమాన్ని జరిగించడానికి దేవుడు కృప చూపారు. స్థానికంగా ఆల్ ఇండియా తెలుగు మినిస్ట్రర్స్ ఫెలోషిఫ్ వ్యవస్థాపకులు రెవ. దేవసహాయంగారు, జిటిసియం ట్రస్టీ రెవ. సాలమన్ రాజ్ గారు తమ సహకారాన్ని అందించారు. తెలుగు క్రైస్తవ సంఘాలకు చెందిన 75మంది కాపరులకు సహాయం అందించడం జరిగింది. బియ్యం, కందిపప్పు, చక్కెర, గోధుమపిండి, వంటనూనె, సోప్స్, బ్రష్, పేస్ట్ మొదలగు నిత్యావసర వస్తువులతో పాటు వాటర్ బాటిల్స్, బెడ్‌షీట్స్ కూడా అందించడం జరిగింది. సాక్షి, ఈనాడు, ఆంధ్రజ్యోతి దిన పత్రికల వారు ఈ సహాయ కార్యక్రమాన్ని గూర్చి ప్రచురించడం హర్షనీయం. తెలుగు క్రిస్టియన్ కాంగ్రిగేషన్ – కువైట్, అహ్మది, ట్రాన్స్ వర్ల్డ్ మినిస్ట్రీస్, అమెరికా వారు అందించిన సహకారంతో జిటిసియం ఈ కార్యక్రమాన్ని నిర్వహించడానికి ప్రభువు కృప చూపారు. వారికి జిటిసియం కృతజ్ఞతలు తెలుపుతోంది. ఈ కార్యక్రమంలో అనేకమంది స్థానిక తెలుగు క్రైస్తవ సంఘ నాయకులు పాల్గొన్నారు.






























## ఆపదలో ఉన్నవారికి చేయూతనందించాలి: సులోమన్ రాజ్

సాయం అందుకున్నవారితో సులోమన్‌రాజ్, దేవ సహాయం, డాక్టర్ దయ, దేవప్రసన్న తదితరులు



సాక్షి

## దేవుని కృపతో సంతోషంగా జీవించాలి



## వరద బాధితులకు తెలుగు పాస్టర్ల సాయం

# జీటీసీయెం ద్వారా లభ్యమౌతోన్న పుస్తకాలు




## బాలల బైబిలు

264 పేజీలు – పేపర్ బ్యాక్
విడిప్రతి రూ. 100.00
బుక్ షాప్ డిస్కౌంట్ 25%
(50 పుస్తకాలు, ఆపైన)




320 పేజీలు – పేపర్ బ్యాక్
విడిప్రతి రూ. 125.00
బుక్ షాప్ డిస్కౌంట్ 30% (25 పుస్తకాలు, ఆపైన)
ఇండివిద్యువల్స్ డిస్కౌంట్ 15% (10 పుస్తకాలు, ఆపైన)




పేజీలు : 120
ముఖ వెల : రూ. 40.00,
జి.టి.సి.యం. మీకు అందజేస్తోన్న
వెల విడిప్రతి రూ. 30.00
బల్క్ఆర్డర్ (పది ఆపైన) రూ.
25.00




పేజీలు: 1550
పుస్తక వెల 275.00
(విడి ప్రతి)
బల్క్ఆర్డర్ (పది ఆపైన)
రూ. 225.00




పేజీలు: 56
పుస్తక వెల 30.00
బుక్ షాప్ డిస్కౌంట్ 30%
(25 పుస్తకాలు, ఆపైన)
ఇండివిద్యువల్స్ డిస్కౌంట్
15% (10 పుస్తకాలు, ఆపైన)




పేజీలు: 55
పుస్తక వెల 25.00
బుక్ షాప్ డిస్కౌంట్ 30%
(25 పుస్తకాలు, ఆపైన)
ఇండివిద్యువల్స్ డిస్కౌంట్
15% (10 పుస్తకాలు, ఆపైన)

వచ్చే నెలలో మరోమారు కలసికొనే వరకు ఒకరినిమిత్తం ఒకరం ప్రార్థించుకొందాం.
దేవుని కృప మీకు తోడైయుండి ఆశీర్వదించును గాక.

క్రీస్తులో మీ సహదాసుడు **ప్రియనాథ్ రూఫస్,** ఎక్జెక్యూటివ్ డైరెక్టర్

ఫోన్ : 09494908413, 09848978222 ఈ మెయిల్ : rufus1410@gmail.com
**జి.టి.సి.ఎం. అడ్రస్ :** 11-115, చాపరాల వారి వీధి, అశోక్ నగర్, విజయవాడ-520007. ఫోన్: 0866-2555687.
మేనేజర్: 98660 83001